నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
04 అక్టోబరు
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



# అలసత్వాన్ని సహించం..

## రైల్వే ప్రాజెక్టులు ఆలస్యంపై పెమ్మసాని సీరియస్

- అండర్ పాస్ లో డ్రైనేజ్ పైపులు లీకులు
- సమస్యలకు గల కారణాలపై ఆరా
- ప్రతి నెలా సమీక్షించి, చర్యలు తీసుకుంటాం
- రైల్వేస్టేషన్ ను పరిశీలించిన క్రమంలో పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'రైల్వే ప్రాజెక్టు పనులపై అలసత్వం వహిస్తే సహించం. అండర్ పాస్ లో డ్రెయినేజీ లీకులను 20 రోజుల్లో అరికట్టాలి. నిధులున్నా రైల్వే కాంట్రాక్ట్ పనులు ముందుకు కదలడం లేదు. ఇక నుంచి ప్రతి నెలా వచ్చి పరిశీలిస్తాం.' అని రూరల్ డెవలప్ మెంట్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గుంటూరులోని రైల్వే స్టేషన్, అండర్ పాస్, ఆటోస్టాండ్ లను స్థానిక ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్ తో కలిసి పెమ్మసాని గురువారం పరిశీలించారు. రైల్వే ప్రాజెక్టుల ప్రస్తుత పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే అండర్ పాస్ లో డ్రెయినేజీలు లీకై నీరు నిల్వ ఉండడాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. లీకులకు గల కారణాలను గుర్తించి వెంటనే అరికట్టాలని ఆదేశించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్యలపై ఆటోడ్రైవర్లు, ప్రయాణికులతో పెమ్మసాని గారు మాట్లాడారు. ఈ సందర్భంగా గుంటూరు సమగ్ర ప్రభుత్వాస్పత్రికి ఎదురుగా ఉన్న రైల్వే స్టేషన్ ప్రధాన గేటును మారిస్తే కొంత ట్రాఫిక్ సమస్య తీరుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు సూచించారు.

**ప్రతి నెలా సమీక్షిస్తాం..** అనంతరం పెమ్మసాని గారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా గుంటూరుకు రెండు మేజర్ రైల్వే ప్రాజెక్టులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో రూ.150 కోట్లతో మల్టీ ట్రాకింగ్ కనెక్టివిటీ, రూ.40 కోట్లతో అమృత భారత్ స్కీమింగ్ ద్వారా ఇతర పనులు మంజూరయ్యాయి. అమృత్ భారత్ స్కీమ్

మిగతా 3లో..

## గుంటూరుకు ఔటర్ రింగ్



- వినుకొండ - గుంటూరు వరకు నాలుగు లైన్ల హైవే
- అమరావతికి కనెక్టివిటీతో నూతన ప్లాన్
- 5-6 నెలల్లో ప్రారంభించేలా చర్యలు
- ఎన్. హెచ్. ఏ. ఐ అధికారులతో సమీక్షలో పెమ్మసాని

**ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'ఉమ్మడి గుంటూరు జిల్లాలో వినుకొండ టూ గుంటూరు వచ్చే నేషనల్ హైవే నాలుగు లైన్ల విస్తరణకు చర్యలు చేపట్టాం. అధికారులు అమరావతికి కనెక్టివిటీతో నూతన ప్లాన్ సిద్ధం చేశారు. ఇది పూర్తయితే గుంటూరుకు మరో ఔటర్ రింగ్ రోడ్డులా మారుతుంది.' అని రూరల్ డెవలప్ మెంట్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. గుంటూరులోని స్థానిక కలెక్టరేట్ లో గల వీడియో కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ హైవేస్ అధికారులతో పెమ్మసాని గారు గురువారం సమీక్షించారు. అనంతరం కలెక్టర్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుంటూరు జిల్లాలో రెండు నేషనల్ హైవేస్ ఉన్నాయని, ఒకటి ఈస్ట్రన్ బైపాస్ నేషనల్ హైవేస్-16 అని, మరొకటి వినుకొండ - గుంటూరుకు గతంలో నాలుగు లైన్ల హైవే నిర్మాణానికి ప్లాన్

మిగతా 3లో..

## తుళ్లూరులో పైలట్ ప్రాజెక్టు కింద నైపుణ్య గణన సర్వే

### జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి వెల్లడి

### ఎన్యూమరేషన్‌లో వివరాలు నమోదు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గంలోను, సీఆర్డీఏ పరిధిలోని తుళ్ళూరు మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా నైపుణ్య గణన సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీతెలిపారు. బుధవారం మంగళగిరిలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి నైపుణ్య గణన సర్వేను పరిశీలించారు. మంగళగిరి పట్టణంలో వీవర్స్ కాలనీ సచివాలయం పరిధిలో గాయత్రి నగర్ లో నైపుణ్య గణన సర్వేలో భాగంగా నైపుణ్య యాప్ లో కుటుంబ సభ్యుల నైపుణ్య వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పరిశీలించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నైపుణ్య గణనపై హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్య గణన సర్వే నిర్వహించటంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా మంగళగిరి నియోజకవర్గంలోను, సీఆర్డీఏ పరిధిలోని తుళ్ళూరు మండలంలో నైపుణ్య గణన సర్వేను సెప్టెంబరు 30 తేది నుంచి ప్రారంభించటం జరిగిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు సర్వేలో వచ్చిన అంశాలు ప్రకారం రాష్ట్ర వ్యాప్త సర్వేను మెరుగ్గా నిర్వహించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సర్వే కోసం ఎన్యూమరేటర్లుగా మంగళగిరి నియోజకవర్గంలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల, సీఆర్డీఏ పరిధిలోని తుళ్ళూరు మండలాల్లోని 1040 మంది సచివాలయ ఉద్యోగులకు ఇప్పటికే శిక్షణ అందించటం జరిగిందన్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ రూపొందించిన నైపుణ్య యాప్ లో ఇంటింటికి వెళ్ళి కుటుంబంలోని వారందరి నైపుణ్యాల వివరాలను నమోదు చేయటం జరుగుతుందన్నారు. యాప్ లో నమోదు చేసిన వివరాలను నిర్ధారిస్తూ



ఆధార్ కార్డు ఆథంటికేషన్ ఓటీపీ ద్వారా ప్రజలు నిర్ధారించాల్సి ఉందన్నారు. నైపుణ్య సర్వేను పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగులైన సచివాలయ ఉద్యోగులతోనే నిర్వహిస్తున్నామని, నైపుణ్య యాప్ లో వివరాలు నమోదుకు అధార్ కార్డు ఓటీపీ చెప్పటానికి ఎవరు సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. కేవలం యాప్ లో నమోదు చేసిన వివరాలను నిర్ధారించటానికే ఓటీపీ పనిచేస్తుందన్నారు. ప్రతి కుటుంబంలోని పదిహేను సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు వయస్సు లోపు ఉన్న నిరుద్యోగులు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్స్ , ఉద్యోగుల వివరాలను నైపుణ్య గణన సర్వేలో నమోదు చేయటం జరుగుతుందన్నారు. యాప్ లో ప్రజలు అందించిన వివరాల ప్రకారం కేటగిరి, సబ్ కేటగిరీల వారీగా 80 వరకు కాలమ్స్ ఉంటాయన్నారు. ఒక్కో వ్యక్తి వివరాలు నమోదుకు పదినిమిషాల వరకు సమయం పట్టే అవకాశం ఉందన్నారు. నైపుణ్య గణన సర్వేకు సంబంధించి నిరుద్యోగులు,

మిగతా 3లో..

## పెదపరిమిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్ ,భాష్యం ప్రవీణ్



**తుళ్లూరు మేజర్ న్యూస్:** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా రాజధాని అమరావతి లోని పెదపరిమి గ్రామంలో కొలువై ఉన్న దుర్గ దేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేం దుకు గ్రామ పెద్దలు సన్నాహాలు చేస్తున్నారు ఈ నేపథ్యంలో దేవీ నవరాత్రుల్లో సందర్భంగా తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఇరువురు శాసనసభ్యులు దుర్గా దేవి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అదేవిధంగా రాజధాని ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరగాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పోలవరం, పేదలకు సంక్షేమ పథకాలు లాంటివి సక్రమంగా ప్రతి ఒక్క కుటుంబానికి దరి చేరాలని అమ్మవారు అందరికీ కరుణాకటాక్షాలను అందించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి యువజన విభాగం ఉపాధ్యక్షుడు పుట్టి. రామచంద్రరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు, భాష్యం శ్రీధర్ మల్లవరపు రాజు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలపై అధికారులు శ్రద్ధ చూపాలి.. కత్తి రేణమ్మ



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఫిరంగిపురం జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తి రేణమ్మ అన్నారు. ఫిరంగిపురం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ షేక్ నర్గీస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారుల తమ శాఖ పరిధిలో జరిగిన పురోగతిని వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సమస్యలను తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రం, మండల పరిధిలోని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుండాలపాడులో పూడ్చిన మృతదేహానికి పోస్టుమార్టం



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం మండల గుండాలపాడు గ్రామం పరిధిలోని శ్మశానంలో పూడ్చిన మృతదేహానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. ఫిరంగిపురం తహశీల్దార్ రాజా రమేష్ వివరాల ప్రకారం గుండాలపాడు గ్రామానికి చెందిన నెలపాటి మణికంఠ గత నెల సెప్టెంబర్ 29 న అతని గృహంలో ఉరివేసుకొని మృతి చెందాడు. అతని తల్లి మృతి పై అనుమానం ఉందని ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు మణికంఠ మృతదేహానికి గుంటూరు మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. అశోక్ కుమార్ వారి టీం, ఫిరంగిపురం సీఐ రవీంద్రబాబు, ఫిరంగిపురం తహసీల్దార్ రాజా రమేష్ సమక్షంలో గురువారం మృతదేహాన్ని సమాధి నుంచి తీసి పోస్టుమార్టం నిర్వహించారు

## పంచాయతీ సెక్రటరీ సేవలు మరువ లేనివి



**తుళ్లూరు మేజర్ న్యూస్:** తుళ్లూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి అని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గురువారం తుళ్లూరు గ్రామ సచివాలయంలో సెక్రటరీ వెంకటేశ్వరరావు బదిలీ పై మరొక చోటికి వెళుతున్న సమయంలో గ్రామ ప్రజలు అయనను ఘనంగా సన్మానించారు. అమరావతి జె ఏ సి నేత కాట అప్పారావు టీడీపీ సీనియర్ నాయకుడు బి పట్టాభి రామయ్య కొమ్మినేని రఘు పాటిబండ్ల జయకృష్ణ తదితరులు రెండు సంవత్సరాలు గా గ్రామంలో అడిగిన తడవుగా ప్రజల సమస్యలు పరిష్కరించారని కొనియాడారు. ఈ సందర్భంగా సెక్రటరీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి వెళ్ళిపోవడం ఎంతో బాధ ఉందన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామ సచివాలయం సిబ్బంది జె ఏ సి మహిళా నేతలు కె గోవినమ్మ పి హెచ్ సి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవాడ వైపు లారీలకు అనుమతి లేదు: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** విజయవాడ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవములు జరుగుతున్నా సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా నుండి విజయవాడ వైపు వెళ్లే అన్ని రకాల లారీలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ట్రాఫిక్ మళ్లింపు ఈరోజు నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవములు ముగిసే వరకు ఉంటుందని ఎస్పీ సూచించారు. గుంటూరు, చెన్నై నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే లారీలు బుడంపాడు జంక్షన్ వద్ద హైవే దిగి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జ్, అవనిగడ్డ , పామూరు – గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను. గుంటూరు నుంచి విజయవాడ మీదుగా హైదరాబాద్ వైపు వెళ్ళు లారీలు పేరేచర్ల జంక్షన్ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లవలెను. చిలకలూరి పేట వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే లారీలు, చిలకలూరి పేట, చుట్టుగుంట, పేరేచర్ల , సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదుగా వెళ్ల వలెనని చెప్పారు. అత్యవసర వాహనాలకు మాత్రం ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు. లారీ యజమానులు, డ్రైవర్లు ఈ నిబంధనలు పాటించి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

# వైభవంగా దసరా మహోత్సవాలు ప్రారంభం



**గుంటూరు( సాంస్కృతికం) మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నగరంలోని పలు ఆలయాలలో గురువారం వైభవంగా ప్రారంభమైనవి. స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయ%శీ%లో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చనలు హంస వాహనా రూపంలో అలంకరణ జరిగాయి. గణపతి పూజ, కుమారి పూజ, సువాసి పూజ, సుహాసినిచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగాయి. ముప్పవరపు సింహాచల శాస్త్రి చే హరికథ గానం జరిగింది కార్యక్రమాలను ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు శ్యాంసుందర్లు పర్యవేక్షించారు. స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విశేషఅభిషేకాలు, అర్చనలు బాలా త్రిపుర సుందరిగా అలంకరణ, గురజాడ మధుసూదన్ రావు చే భక్తి రంజని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాథుని సన్నిధానంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేశారు కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు యడ్లపాటి అశోక్ కుమార్ పర్యవేక్షించారు. స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానికరండాలపేట అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు సుహాసినిలచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు

## భక్తులకు దర్శనమిచ్చిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి శ్రీ శ్రీ హజరత్ క్వాజా సయ్యద్ షా ఆరిపుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ





**పొన్నూరు మేజర్ న్యూస్:** కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి శ్రీ శ్రీ హజరత్ క్వాజా సయ్యద్ షా ఆరిపుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ పొన్నూరు పట్టణంలోని 5వ వార్డు అంజుమన్ షాదిఖానా నందు గురువారం భక్తులకు సౌకర్యార్థం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. భక్తులు వారిని కలసి ఆశీర్వాదం తీసుకునేందుకు చుట్టూ పక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు. శ్రీ శ్రీ హజరత్ క్వాజా సయ్యద్ షా ఆరిపుల్లా భక్తులకు దైవ సందేశాన్ని అందజేశారు. భక్తులకు సిఫాయత్ ప్రార్థనలు చేయటంతో పాటు నమాజ్ ఖురాన్ చదవడం పట్ల ప్రవచనాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## విజయశ్రీ హాస్పిటల్‌కి ఎన్ఎబిహెచ్ సర్టిఫికేషన్




**గుంటూరు మెడికల్:** గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ లోని విజయ శ్రీ హాస్పిటల్ మరో మైలు రాయిని అందుకుంది. రోగులకు ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం వచ్చినప్పుడు, వారి ప్రాథమిక ఆందోళన వారి అనారోగ్యం అంతటా అద్భు తమైన సంరక్షణ మరియు శ్రద్ధను పొందడం. భారతదేశంలో, అత్యున్నత స్థాయి సౌకర్యాలను అందించే అత్యుత్తమ ఆసుపత్రులు జాబితాలో విజయ శ్రీ హాస్పిటల్ కూడా చేరిందని నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అథారిటీ తో భాగస్వామ్యమై ఆసుపత్రుల ప్రవేశ స్థాయి ధృవీకరణను పత్రంను పొందామని డాక్టర్ ప్రసన్నకుమార్ చెప్పారు సందర్భంగా సహచర వైద్యులకు ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇసుక కొరతతో, కార్మికులకు కష్టాలు:సిపిఎం, నాయకులు

**తెనాలి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభత్వానికి ముందు చూపు లేనందు వల్ల నే ఇసుకకు కొరత ఏ ర్పడి వందలాది మంది అసంఘటిత కార్మికులు పని లేక ఇబ్బందులు పడుతున్నారని, సిఐటీయు, నాయకులు కే.బి ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణం లోని గాంధీచౌక్ కూడలి వద్ద, సిపిఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో మాట్లాడుతూ, చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి చార్జీలు పెట్టుకుని కార్మికులు, మహిళా కార్మికులు కూడా తెనాలి వచ్చి పని లేక తిరిగి వెళుతున్నారని, అన్ని రకాల నిత్య జీవితవసర సరుకులు రెట్లు పెరుగు తున్న పరిస్థితి మరో ప్రక్క వున్నదని, కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపురించిందని, చెప్పారు. సంఘా నాయకులు షేక్.ఫకీర్ అహ్మద్, ఆర్.శ్రీనివాస రావు,జి.గోపాలం,షేక్. జాని మేస్త్రీ, షేక్.కరిముల్లా, బి.కృష్ణయ్య,ఎంఎస్.నాని,టీ. నాగేష్ బాబు,ఎం.శివరామకృష్ణ,కే.రాంబాబు పాల్గొన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు షేక్.హుస్సేన్ వలి అధ్యక్ష వహించారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమైన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దసరా నవరాత్రుల సందర్భంగా దుగ్గిరాల మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు గురువారం భక్తులకు శ్రీ బాలా. త్రిపుర సుందరీ దేవి గా దర్శనమిచ్చారు. దసరా నవరాత్రులు గురువారం ప్రారంభం కాగా మొదటి రోజున శ్రీ మహంకాళి. అమ్మవారిని. శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేయడంతో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ పూజారి సుబ్రహ్మణ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో, ఆలయ ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ లు ప్రత్యేక సౌకర్యములు ఏర్పాటు చేయడంతో. భక్తులు మహిళలు, ప్రజలు శ్రీ మహంకాళి అమ్మ వారిని దర్శించుకున్నారు.

## ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

**తుళ్లూరు మేజర్ న్యూస్..** ఉచిత ఇసుక హామీ అమలుకై సిపిఎం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు తుళ్లూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలియజేయునన్నట్లు సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి తుళ్లూరులో తెలిపారు.

ఉచిత ఇసుక బుకింగ్స్ అర్ధరాత్రులు ప్రారంభించి అరగంటలోనే ఇసుక అయిపోయినట్లుగా అధికారులు చెప్పటం సరైనది కాదని, చిత్త శుద్ధితో ఉచిత ఇసుక హామీనిఅమలు జరిపి ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలని రవి కోరారుభవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునర్ధరిస్తామని ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదని,వెంటనే భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు రావలసిన క్లైములతాలూకా చెల్లింపులను తక్షణమే చెల్లించాలని రవి కోరారు. ఈ కోరికల పరిష్కారం కోసం సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీ శుక్రవారం ఉదయం11 గంటలకు తుళ్లూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, భవన రంగం పై ఆధారపడిన వివిధ రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రవి కోరారు.

## శ్రీ రాజరాజేశ్వరిదేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు



**తెనాలి టౌన్ న్యూస్ :** దసరా ఉత్సవాల్లో భాగంగా, గురువారం ఉదయం, రామలింగేశ్వరపేటలోని దేవి చౌక్ లో వేంచేసిన శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు, మొదటి రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకి దర్శించారు. ప్రధాన అర్చకులు యన మంద్ర లక్ష్మీ నరసింహమూర్తి, ఉద యాన్నే, అమ్మవారికి అలంకారం నిర్వహించి, ప్రత్యేక అర్చన గావించి నారు. ఉదయం ఏదు గంటలకి పొన్నాల వారి వీధి లోగల పోలేపద్ది కామేశ్వర రావు ఇంటి వద్ద నుండి పోలేపల్లి రామకృష్ణ దంపతులు శ్రీ చక్రాన్ని ఊరేగింపుగా మంగళ వాయిద్యాలతో అమ్మవారి దేవస్థానం తీసుకొచ్చినారు, ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్, టీవిఎస్.శాస్త్రి, ఉపాధ్యక్షులు చివుకుల శివరామప్రసాద్ , కార్యదర్శి విష్ణుభట్ల రత్నాకర శాస్త్రి, కోశాధికారి ధారా బాలకృష్ణ , జొన్నలగడ్డ సూర్య భగవాన్, నేతి వెంకట ఆంజనేయ శాస్త్రి పొత్తూరి కోదండరామస్వామి, ధండిభట్ల పూర్ణ భాస్కర్ పరిమి నటరాజ్ మరియు రిత్వికులు ఎల్లాప్రగడ పవన్ కుమార్ శర్మ ఇంకా పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అలసత్వాన్ని సహించం

**(మొదటిపేజీ తరువాయి)**

పనుల్లో కొన్ని 70 శాతం, మరికొన్ని 20 శాతం, 40 శాతం పూర్తయ్యాయని వివరించారు. మల్టీ ట్రాకింగ్ పనుల్లో కొన్ని 53 శాతం వరకే జరిగాయన్నారు. మల్టీ ట్రాకింగ్ పనులు మార్చిలోగా పూర్తి చేస్తామని రైల్వే అధికారులు చెప్పారని, వీటిని ప్రతి నెలా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షిస్తామని పెమ్మసాని గారు వెల్లడించారు. కార్యక్రమంలో రైల్వే డీఆర్ఎం రామకృష్ణ, రైల్వే చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ డి. మనోహర్ రెడ్డి, డీసీఎం ప్రదీప్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తుళ్లూరులో పైలట్ ప్రాజెక్టు కింద నైపుణ్య గణన సర్వే

**(మొదటిపేజీ తరువాయి)**

విద్యార్హులు వారి విద్యార్హత ధృవ పత్రాలు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్స్, వ్యాపార సంస్థల నిర్వాహకులు జీఎస్టీ, పాన్ కార్డు ఇతర వివరాలు, ఉద్యోగులు ఈపీఎఫ్, పీఎఫ్ తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవటం వలన వేగంగా ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. నైపుణ్య గణన సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లకు అవసరమైన వివరాలు అందించి త్వరగా సర్వే పూర్తి అయ్యేలా ప్రజలు సహకారం అందించాలన్నారు. అనంతరం ఎంటీఎంసీ కమిషనర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్ నైపుణ్య గణన సర్వే పై నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ నైపుణ్య గణన నిర్దేశించిన సమయానికి పూర్తి అయ్యేలా నైపుణ్యాభివృద్ధి అధికారులు మున్సిపల్ , రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎన్యూమరేటర్లను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎన్యూమరేటర్లకు అధార్ ఆథంటికేషన్ ఓటీపీ చెప్పటానికి సందేహ పడాల్సిన అవసరం లేదని ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా విస్తృతంగా పత్రికల్లోను, సామాజిక మాధ్యమాల్లోను ప్రచారం నిర్వహించాలన్నారు. నైపుణ్య యాప్ లో వివరాలు నమోదుకు సంబంధించి ఎఫ్ ఏక్యూ ను రూపొందించి ఎన్యూమరేటర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సర్వే పూర్తి చేసేలా ఎన్యూమరేటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నాలుగు నుంచి ఐదు సచివాలయాలపై పర్యవేక్షణకు ప్రత్యేక సూపర్వైజర్ అధికారులను నియమించాలన్నారు. అదే విధంగా ఎంటీఎంసీ పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలలో నివాసాలపై సక్రమంగా సర్వే చేసి నిర్దేశించిన ఫార్మేట్ లో వివరాలను అందించాలని తహశీల్దార్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఈడీ అనిల్ కుమార్, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు, జిల్లా ఉపాధి అధికారి రఘు, మంగళగిరి తహశీల్దారు సుభాని, తాడేపల్లి తహశీల్దారు సతీష్ , మున్సిపల్, రెవెన్యూ, నైపుణ్యాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరుకు ఔటర్ రింగ్

**(మొదటిపేజీ తరువాయి)**

రూపొందించారని, దీనిని అమరావతికి కనెక్టివిటీతో సరికొత్త ప్లాన్ రూపొందించారని చెప్పారు. 25 కిలోమీటర్లు పెరిగినప్పటికీ కొత్త ప్లాన్ చాలా బాగుందని, గుంటూరుకు మరో ఇన్నర్ రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి అగ్రికల్చర్ ఎన్ ఓ సీ, ల్యాండ్ ఎక్విజిషన్ వంటి అంశాలపై చర్చించామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ముందడుగు అన్ని శాఖల సమన్వయంతో ప్రాజెక్టును 5 – 6 నెలల్లో వర్క్ ప్రారంభిస్తే రెండేళ్లలో పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులుతో పాటు కలెక్టర్ నాగలక్ష్మి, పలు శాఖాధికారులు అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో ఆర్టిఐ చట్టం పై అవగాహన కార్యక్రమం




**దుగ్గిరాల, మేజర్ న్యూస్** వ్యవసాయ రంగంలో ఆర్టిఐ చట్టం పై అవగాహన కార్యక్రమం గురువారం దుగ్గిరాల మండల కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎండిఓ పి. శ్రీనివాసరావు ,ఏఎస్ఓ శ్రీమన్నారాయణ ,ఉషారాణి ,దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి .శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ రైతులు మరియు వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం పథకాలపై పూర్తి అవగాహన కలిగించేలా ఈ చట్టం రూపొందించబడిందన్నారు. రైతులు తమ హక్కులను తెలుసుకోవడం మరియు ప్రభుత్వం అందించే పథకాలు సబ్సిడీలు ధరలు ఇతర అంశాలపై స్పష్టమైన సమాచారాన్ని పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి పి.శిరీష అన్నారు . ఆర్టిఐ అవగాహన కార్యక్రమం లక్ష్యాలు రైతులకు అధికారాలపై అవగాహన కలుగుతుందన్నారు.ఆర్టిఐ చట్టం ద్వారా రైతులు ప్రభుత్వం నుండి వ్యవసాయ పథకాలపై సమాచారం పొందే విధానం గురించి అవగాహన కల్పించడం ,సబ్సిడీలో పారదర్శకత రైతులకు ప్రభుత్వం అందించే పంటలు సబ్సిడీలు నీటి వినియోగం ఎరువుల పంపిణీ మరియు ఇతర పథకాలలో పారదర్శకతను మెరుగుపరచడం ఫిర్యాదుల పరిష్కారం రైతులు తమ సమస్యలపై మెరుగైన సమాచారాన్ని పొందవచ్చునని అన్నారు. మార్కెట్ సమాచారం రైతులు తమ పంటలకు సంబంధించి కనీసం మద్దతు ధరలు మార్కెట్ ధరలు మరియు వ్యాపార పద్ధతుల సమాచారాన్ని పొందవచ్చు నని. పేర్కొన్నారు. గ్రామ మండల స్థాయిలో శిబిరాలను ఏర్పాటు చేసి రైతులకు ఆర్టిఐ దరఖాస్తులు ఎలా చేయాలి? ఎలా ప్రశ్నలు అడగాలి ప్రభుత్వ కార్యాలయం నుండి సమాధానాలు ఎలా పొందాలి అనే అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో పారదర్శకత మెరుగుపరచడంతో పాటు రైతులు సబ్సిడీలు మరియు ఇతర లాభాలను సులభంగా పొందగలుగుతారు. నీ ఎరువులు, నీటి వినియోగం మార్కెట్ ధరలపై మెరుగైన నిర్ణయాలు తీసుకోగలుగుతారని వివరించారు. ఆర్టిఐ చట్టం ద్వారా వ్యవసాయ రంగంలో రైతులు మరియు వ్యవసాయ కార్మికులు శక్తివంతంగా మారి తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు ... ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దివంగత చంద్రమౌళీశ్వర రావుకు నివాళి



**తెనాలి టౌన్ న్యూస్:** మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొల్లపూడి చంద్రమౌళి 12వ వర్ధంతిని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారి కుమార్తె గొల్లపూడి అనురాధ, వారి ధర్మపత్ని మల్లేశ్వరి సంయుక్తంగా పట్టణంలోని ఎల్ల లింగయ్య కాలనీలో గల కాలనీలోని నిరుపేదలకు అన్న, వస్త్రదాన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం జరిగినఈ కార్యక్రమంలో చంద్రమౌళీశ్వరరావు కుమార్తె అనురాధ, బి.టి.వి.ఎస్ నారాయణలు మాట్లాడుతూ సమాజంలోని మిగతావారు కూడా వారి పెద్దల గుర్తుగా వారి పిల్లల పుట్టిన రోజులు పెళ్లి రోజులు ఏదైనా శుభకార్యములు నిమిత్తము వారి కుటుంబంలోనే చేసుకుంటూ ఆ కార్యక్రమాలతో పాటుగా కొంతమేరకైనా సమాజంలోని నిరుపేదలకు అవసరమైన సేవలు నిర్వహిస్తే మంచిదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. శక్తి మేర తోటి వారికి సహాయపడుతూ మేలు చేస్తారని కోరుకుంటూ కొందరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు. ప్రవీణ మెడికల్స్ అధినేత కొత్త రామారావు, నారాయణ, ప్రసాద్ ,శ్రీనివాసు లక్ష్మీనారాయణ, అనూష, జయశ్రీ చంద్రమౌళీశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణ కార్యక్రమం




**తాడికొండ, మేజర్ న్యూస్ :** తాడికొండ మండల పరిధిలో గరికపాడు గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు ఉద్భవిస్తున్న సమస్యలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కో–ఆర్డినేటర్ జి. వెంకట్ మాట్లాడుతూ గరికపాడు గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహం చేయటం వలన జరిగే అనర్థాలు, బాల్యవాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్ తాయారమ్మ, మార్తమ్మ, ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్, క్రాఫ్ సిబ్బంది జయరాజు, బ్యూలా, హెల్త్ డిపార్ట్మెంట్ కనకదుర్గ, అంగన్వాడీ వర్కర్ గజలక్ష్మి, ద్వాక్రా యానిమేటర్ గౌరీ నాగమణి మరియు సభ్యులు, గ్రామ పెద్దలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మరియు బాలల పంచాయతీ బాలలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ: మహిళ మృతి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఒక మహిళ పాలిట మృత్యు శకటంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే గుంటూరు ప్రధాన రహదారి పై రోడ్డు దాటుతున్న మహిళను ఆర్టీసీ బస్సు ఢీకొంది. తీవ్ర గాయాలైన ఆ మహిళ వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు గురువారం ప్రాణాలు విడిచింది. ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు నగరం సాంబశివపేట కు చెందిన చెన్నం శివకుమారి (59) సెప్టెంబర్ 27వ తేదీన ఉదయం కూరగాయల కోసం ఇంటి నుంచి బయలుదేరింది. హిందూ కళాశాల దాటిన తర్వాత వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద నడుచుకుంటూ రోడ్డు దాటుతుంది. అదే సమయంలో చిలకలూరిపేట నుంచి విజయవాడ కు వెళ్లే ఆర్టీసీ బస్సు శివకుమారిని ఢీకొంది. సంఘటనలో ఆమె కింద పడటం... రెండు కాళ్ళ మీదగా టైర్ ఎక్కి దిగడంతో రక్త గాయాలయ్యాయి. అనంతరం ఆమెని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం నాజ్ సెంటర్లోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించటంతో శివకుమారి మృతి ఒడి చేరారు. కుమారుడు చెన్నం మల్లికార్జున రావు ఫిర్యాదు మేరకు ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై రవీంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన తల్లి మృతికి కారణం ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యమేనని కుమారుడు మల్లికార్జునరావు విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రమాదం జరిగిన వెంటనే వైద్యశాలకు తరలిస్తే తన తల్లి బతికేదని వాపోయాడు. ప్రమాదం జరిగిన తర్వాత సుమారు రెండు గంటల వరకు ఎవరూ పట్టించుకోలేదని... కనీసం ఆర్టీసీ సిబ్బంది మానవత్వంతో స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినా నా తల్లి ప్రాణాపాయం నుంచి గట్టెక్కేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాద సమయంలో రక్తం ఎక్కువగా పోవడంతో ఆమె మృతిచెందినట్లు మల్లికార్జున రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటన మరొకరికి జరగకూడదని ఆయన కోరారు.

## చెత్త పన్ను రద్దు పట్ల హర్షం వ్యక్తం చేసిన : తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్



**తెనాలి మేజర్ న్యూస్ :** చెత్త పన్ను రద్దు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అడ్డగోలుగా చెత్త పై పన్ను వేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అధిక భారానికి గురి చేశారు వైకాపా ప్రభుత్వం విధించిన పన్నును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు 02/09/2024 మచిలీపట్నం లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం వేదికగా చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు చెత్త పన్ను రద్దు పట్ల ప్రజలకు భారం తగ్గింది గత 5 సంవత్సరాల కాలంలో చెత్త పన్ను పై చాలా ఇబ్బంది పడ్డారు పైగా చెత్త పన్ను పై మాట్లాడిన నాయకులు పై అక్రమంగా కేసులు కూడా నమోదు చేసారు మాటకు కట్టుబడిన నాయకుడు కాబట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమక్షంలో చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల కోసమే ఆలోచిస్తుంది ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకునే వ్యక్తులు ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి అవ్వడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రజలు అందరూ ముందుకెళ్లాలని కందుల వేణు వర్ధన్ సూచించారు

## స్వచ్ఛత హీ సేవ,లో భాగంగా శానిటేషన్ పనుల నిర్వహణ



**తెనాలి టౌన్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన స్వచ్ఛత హీ సేవ – 2024 కార్యక్రమము లో భాగంగా మునిసిపల్ చైర్ పర్సన్, తాడిబోయిన రాధిక ఈరోజు 5వ వార్డ్, 13 వ వార్డ్, 26 వ వార్డ్ లలో ఆయ వార్డు కౌన్సిలర్ లతో కలసి శానిటేషన్ పనులను పరిశీలించినారు ఛైర్ పర్సన్ వెంట కౌన్సిలర్స్, కమీషనర్ బి. శేషన్న, హెల్త్ ఆఫీసర్ హెలన్ నిర్మల,అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మి పతి, శానిటేషన్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గోపుజతో వైభవంగా ప్రారంభమైన నవరాత్రులు




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మల్లమ్మ సెంటర్లో వెంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో గురువారం దసరా నవరాత్రులు గోపుజతో వైభ వంగా ప్రారంభ మాయ్యాయి. దసరా నవరాత్రులలో భాగంగా మెదటి రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు అనుగ్రహించారు. ఈరోజు నుండి 12వ తేదీ వరకు రోజుకో అలంకారంలో వాసవి దేవి భక్తులకు దర్శనమిస్తారు. అధిక సఖ్యలో పాల్గొన్న మహిళ్ళలు వాసవి దేవి అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో సమావేశం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో గురువారం పల్నాడు జిల్లా ప్రజా ప్రతినిధుల సర్వసాధారణ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సవేశంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మాచర్ల నుండి చెన్నైకి బస్సు సౌకర్యం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** నేడు మాచర్ల నుండి చెన్నైకి ఆర్టీసీ సర్వీస్ ను నేటి ఉదయం11.00 గంటలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. ఈ బస్సు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు మాచర్లలో బయలుదేరి కారంపూడి, వినుకొండ, పొదిలి, ఒంగోలు, నెల్లూరు, సూళ్ళూరుపేట మీదుగా చెన్నై కి ఉదయం5 గంటలకు చేరుకొంటుందని, తిరిగి అదేరోజు సాయంత్రం 6.30 గంటలకు చెన్నై నుండి బయలుదేరి అదే మార్గం ద్వారా తెల్లారి ఉదయం 5.30 గంటలకు మాచర్లకు చేరుకొంటుందని డీఎం తెలిపారు. ఈ అవకాశాన్ని మాచర్ల,గురజాల నియోజకవర్గాల ప్రజలు, వ్యాపారులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని మాచర్ల డిపో ఆదాయాభివృద్ధికి సహకరించాలని డిపో మేనేజర్ పిచ్చయ్య కోరారు.

## పాత పద్ధతిలోనే కరెంటు బిల్లులు వసూలు చేయాలి

### డాక్టర్ యరమల రామచంద్రా రెడ్డి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** ఆస్తి పన్ను, కరెంటు బిల్లులు వసూలు ప్రక్రియ లో పాత పద్ధతినే అమలు చేయాలని మాచర్ల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కరెంటు బిల్లుల విధానం,ఆస్తి పన్నుల వసూలు విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.జగన్ పెట్టిన విధానం వలన పేదలపై కొన్ని వేల కోట్ల భారం పడుతుందని ఆయన అన్నారు. అదే విధంగా కొత్తగా వసూలు చేయబోయే రూ. 8350 కోట్ల సర్దుబాటు కరెంట్ బిల్లులపై కూడా సీఎం చంద్రబాబు దృష్టి పెట్టాలన్నారు.కరెంట్ బిల్లులు,ఆస్తి పన్ను పై పాత విధానాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ సమావేశంలో బిసి సెల్ అధ్యక్షులు వంగపాటి నాగరాజు పాల్గొన్నారు.

## అమెరికా రాజధానిలో సభాపతి అయ్యన్న పాత్రుడికి స్వాగతం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం గోల్డెన్ జూబిలీ స్వర్ణోత్సవ వేడుకలకు (1974 - 2024) అమెరికా విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర శాసన సభాపతి అయ్యన్న పాత్రుడి కి ప్రవాస భారతీయులు కార్యదర్శి మాగులూరి భానుప్రకాష్ ఘన స్వాగతం పలికారు.యాభై ఏళ్ళ క్రితం వృత్తి ఉపాధి రీత్యా అమెరికా రాజధాని ప్రాంతానికి వచ్చిన తెలుగు వారు స్థాపించిన ఈ సంస్థకు స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా అయ్యన్న పాత్రుడు దంపతులు విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయనకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్నామని కార్యదర్శి భాను తెలిపారు.

# చెత్తపై పన్ను వేసిన ఏకైక సీఎం జగన్ : ఎమ్మెల్యే చదలవాడ




**నరసరావుపేట :మేజర్ న్యూస్ :** దేశ చరిత్రలో చెత్త పై పన్ను వేసిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనని నరసరావుపేట ఏమ్మెల్యే డాక్టర్ చదలవాడా అరవిందబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి పట్టణంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ఏమ్మెల్యే అరవిందబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఇక నుంచి ఎవరూ చెత్తపన్ను కట్టాల్సిన పనిలేదన్నారు.స్వచ్ఛ పట్టణాలు,గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో స్వచ్ఛతను అటకెక్కించారని ఆరోంపించారు.స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించి గాంధీ ఆశయాలను తుంగలో తొక్కారని చెప్పారు. ఎంఏఎం కళాశాల అధినేత మేదరమెట్ల రామశేషగిరిరావు మాస్టారు సహకారంతో పారిశుధ్య కార్మికులకు చీరలు, క్యారెజ్ బాక్సులను ఏమ్మెల్యే అరవిందబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,మునిసిపల్ కమిషనర్ జస్వంతరావు, మునిసిపల్ ఇంజినీర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్ట కిరణ్, వాసిరెడ్డి రవీంద్ర,రంగిశెట్టి రామకృష్ణ, వనమా శివ, క్రాంతి, మబు, కనుమూరి లక్ష్మి, మునిసిపల్ శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం



**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు శాంతి ఆశ్రమ ట్రస్ట్ వినుకొండ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రదాత నిత్య అన్నదాత పూజ శ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సులతో వినుకొండ మండలం విటమరాజు పల్లి సాయి బృందావనం (చిన్న షిరిడి) ఈ సందర్భంగా ట్రస్ట్ వారు మాట్లాడుతూ మూడో తేదీ నుండి పన్నెండవ తేదీ వరకు తొమ్మిది రోజులు రాజశ్యామల యాగం జరుగును మరియు పూజ శ్రీ హిమాలయ గురువు తొమ్మిది రోజులపాటు ఈ సర్వలోక కళ్యాణం కొరకై మౌన దీక్షలో ఉంటారని గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం నవగ్రహ మండపారాధన యోగిని మండపారాధన 108 శ్రీ చక్ర కలశ స్థాపన అమ్మవారి విగ్రహ స్థాపన శ్రీ చక్ర మెరుగు మూడు అడుగులు స్థాపన అభిషేకములు పూజా పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తొమ్మిది రోజులు తీర్థప్రసాద వితరణ మరియు విజయదశమి రోజున భారీ అన్నసంతర్పణ కార్యక్రమం అని తెలిపారు. శాంతి ఆశ్రమ ట్రస్టు సభ్యులు కనుగండ్ల అనంత కోటేశ్వరరావు పెండ్యాల మోహన్ రావు పెండ్యాల పుల్లారావు కాశి పప్పు రావురి సుధాకర్ తాతా రమేష్ మునిరెడ్డి జోగిపర్తి స్వామి సత్య సురేష్ జెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో గురువారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వరకపూడిశెల ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో రహదారులు మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని నష్టపరిహారాన్ని అంచనాలు వేసి ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా చూడాలని కలెక్టర్ ఃను ఆయన కోరారు.

## అమ్మవారి ఆలయాలు.. శరన్నవ శోభితం

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో జగన్మాత నవదుర్గల అలంకారంలో భక్తులకు దర్శన మిస్తుండడంతో గురువారం మండలంలోని అమ్మవారి ఆలయాలు శరన్నవరాత్రి శోభతో వెలుగొందాయి. దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా నవరాత్రులు పూజలందుకోమని స్వాగతం పలుకుతూ ఆలయాల్లో సుముహూర్తంలో కలశస్థాపన చేసి అఖండ దీపం వెలిగించారు. తొలిరోజు రెంటచింతలలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, రామాలయం, చౌడేశ్వరి ఆలయం, పాల్వాయి జంక్షన్ లోని దుర్గాదేవి ఆలయాల్లో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి(శైలపుత్రి ) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ అలం కరణకు ఓ విశిష్టత ఉంది. సమస్త దేవి మంత్రాలలో కంటే బాలా మంత్రం ఎంతో గొప్పది.విద్యోపాసకులకు మొదటిగా బాలా మంత్రం ఉపదేశిస్తారు.ముందుగా బాలాదేవి అనుగ్రహం పొందితేనే మహా త్రిపుర సుందరీ దేవి అనుగ్రహం పొందగలుగుతారని పురాణాలు చెబుతున్నాయి.భక్తులు షోడశోపచారాలతో పూజించి వివిధ స్తోత్ర పారాయణలతో దేవీ ఆరాధనలు చేశారు. దసరా ఉత్సవాలలో భక్తులకు పూర్ణ ఫలం అందించే శ్రీ బాలాదేవికి పులగం, పొంగలిని భక్తులు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ దర్శనం ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షించారు.



# పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి : సిపిఐ




**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులైన కందిపప్పు మినపప్పు వంటనూనెలు ఉల్లి వెల్లుల్లి తదితర నిత్యావసర సరుకులపై పెంచిన 20 శాతం దిగుమతి సుంకాన్ని వెంటనే తగ్గించాలని, కేంద్రం పెంచిన పన్ను ఫలితంగా పెరిగిన నిత్యావసర సరుకులు కందిపప్పు మినప్పప్పు పామాయిల్ శెనగ నూనె ఉల్లిగడ్డలు వెల్లుల్లి మిర్చి చింతపండు లాంటి సరుకుల ధరలు అదుపు లేకుండా పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలు దసరా దీపావళి పండుగల సమయాలలో పెరిగిన ధరల ఫలితంగా బెంబేలెత్తుతున్నారని పండుగలు జరుపుకునే పరిస్థితిలు లేకుండా పోయాయని నిరసన తెలుపుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ నియోజకవర్గ సమితి మరియు నియోజ కవర్గ కమిటీ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శివయ్య స్తూపం సెంటర్ లో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ ధర్నానుద్దేశించి సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ఏం కొనేటట్లు లేదు-ఏం తినేటట్లు లేదు ధరలిట్టా పెరగబట్టి నాగులో నాగన్న ధరల మీద ధరలు పెరిగే నాగులో నాగన్న.. వీళ్లు దిగి వాళ్లెక్కె వాళ్లు దిగి వీళ్ళెక్కే ఎవరెక్కిన గాని ధరల మీద ధరలు పెరిగె అన్న చందంగా ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం పెరిగిన ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం 20% పెంచడం వల్ల పెరిగిన అధిక ధరలు రాష్ట్రంలో దసరా దీపావళి లాంటి పండుగలను పేద ప్రజలు జరుపుకునే పరిస్థితి లేదని కుటుంబాలు గడిచే పరిస్థితి అంతంత మాత్రమేనని ఆయన ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా పన్నులు పెంచడానికి ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి నామమాత్రం - పనులు నాసిరకం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



- కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళిన పశ్చిమ వైసీపీ కార్పొరేటర్లు
- సానుకూలంగా స్పందించిన కమిషనర్
- పూర్తి స్థాయిలో మెరుగుకు హామీ

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తమ డివిజన్లలో జరిగిన అభివృద్ధి నామమాత్రమని.. అంతంత మాత్రంగా జరుగుతున్న పనులు కూడా పూర్తి నాసిరకమని.. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకు మోక్షం కలగకపోవడంపై మండిపడ్డారు. పారిశుధ్యం పూర్తిగా క్షీణించిందని నిందించారు. తక్షణమే తమ డివిజన్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వైసీపీ కార్పొరేటర్లు గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసారు. ఆయా డివిజన్లలో కుంటుపడిన అభివృద్ధిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కూడా కమిషనర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరై ఇంకా ప్రారంభానికి నోచుకోని పనుల వివరాలను కమిషనర్‌కు వివరించారు. ప్రధానంగా రాష్ట్రంలో తమ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత తమ తమ డివిజన్లలో మందగించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గుంటూరుకు గుండెకాయ వంటి బ్రాడీపేట 4వ లైన్ రోడ్డు విస్తరణ పనులు యన్ క్యాప్‌లో మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడం పట్ల పూర్తి అభ్యంతరం తెలిపారు. ఇక ఏటీ అగ్రహారంలో రోడ్డు విస్తరణ పనులు తూతూ మంత్రంగా సాగుతూ స్థానిక ప్రజలకు నరకయాతన కలిగిస్తున్నాయన్నారు. 43, 44, 45 డివిజన్ల ప్రజలకు ప్రధాన రహదారిగా ఉపయోగపడుతున్న 45వ డివిజన్ పరిధిలోని వైకుంఠ దామం రోడ్డుకు గత ప్రభుత్వ హయాంలో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్య ధోరణితో నేటి వరకు పనులు ప్రారంభించక పోవడాన్ని వారు ఆక్షేపించారు. ముత్యాలరెడ్డినగర్ 8వ లైన్ రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని దుండగులు ధ్వంసం చేశారని, తిరిగి దాన్ని నిర్మించాలని వారు కమిషనర్‌ను కోరారు. పశ్చిమ వైసీపీ కార్పొరేటర్లు చెప్పిన అన్ని విషయాలను సామరస్యంగా విన్న కమిషనర్ పులి శ్రీనివాసులు సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అన్ని పనులకు టెండర్లు పిలుస్తామని.. ఇప్పటికే టెండర్ దక్కించుకున్న పనులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్యాన్ని పూర్తిగా మెరుగుపరిచి ఆయా డివిజన్ల అభివృద్ధికి అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, కాంద్రకుంట గురవయ్య, యక్కల మారుతి కోటి లింగారెడ్డి, బోడపాటి ఉషా కిషోర్, అడక పద్మావతి, షేక్ జుమ్మాబి బాబు, వంగల హేమలత, పడాల సుబ్బారెడ్డి, అందుగుల సంతోష్, గోపి శ్రీనివాస్, ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, ఏరువ సాంబిరెడ్డి తదితరులు ఉన్నారు.

## దమ్మాలపాడులో పొలం పిలుస్తోంది



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ మండలంలోని దమ్మాలపాడు, తురకపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమమం జరిగి ంది. మండల వ్యవసాయ అధికారి అరుణ ప్రత్తిలో గులాబి రంగు పురుగుపై అవగాహన కల్పిం చారు. అలాగే పంటలలో సమగ్ర పోషక యాజమాన్య ఆవశ్యకతను తెలియజేశారు. పశు సంవర్ధక శాఖ అధికారి జాన్ అహ్మద్ మాట్లాడుతూ జీవాలలో, పశువుల్లో వచ్చే వ్యాధుల గురించి వివరించి, టీకా ప్రోగ్రాం వివరించారు. ఇందులో ఆయా గ్రామ సర్పంచ్ లు , విఏఎలు, రైతులు పాల్గొన్నారు.

## నూతన మద్యం పాలసీ విధానంపై అవగాహన



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** నూతన మద్యం పాలసీ విధానం పై గురువారం పెదకూరపాడు ఎక్సైజ్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎక్సైజ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కోటేశ్వరావు మాట్లాడుతూ షాపుకు టెండర్లు వేయదలచినవారు ఆన్లైన్ విధానం ద్వారా గాని ఆ మాన్యువల్ గా కానీ సమర్పించవచ్చని తెలిపారు. ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా టెండర్లు వేసే అవకాశం వెసులుబాటు నూతన మద్యం పాలసీ విధానంలో కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. పెదకూరపాడు,అమరావతి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది మద్యం షాపులకు టెండర్లు పిలవడం జరిగిందని రెండు లక్షల రూపాయలు డిడి రూపేనా కానీ ఆన్లైన్ విధానంలో నాన్ రిఫాండబుల్ విధానంతో టెండర్లు పిలిచారని తెలిపారు.ప్రతి మండలానికి ఐదు షాపులు వారి లైసెన్స్ ఫీజు నిమిత్తం 65 లక్షల రూపాయలు చెల్లించాలని తెలిపారు. అక్టోబర్ 11వ తేదీన నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గల టౌన్ హాల్ నందు కలెక్టర్ క్షేత్రం మీదగా షాపులకు లాటరీ తీయబడుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు టెండర్లను ఆన్లైన్ ద్వారా గాని,డిడి రూపంగా డైరెక్టుగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సమర్పించాలని సీఐ కోరారు.షాపు పొందిన వ్యక్తి ఆ మండలంలో ఎక్కడైనా తమ షాపును ఏర్పాటు చేసుకొని అవకాశం ఉందని తెలిపారు.మద్యం షాపులకు టెండర్లు వేయవలసిన వారు అక్టోబర్ 9వ తేదీ వరకు గడువు ఉందని అప్పట్లోపు ఆన్లైన్ చేసుకోవాలని సిఐ కోరారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర మరిచిపోలేని మహనీయులు గాంధీ, మోక్షగుండం : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చరిత్ర ఉన్నంతవరకూ మరిచిపోలేని రీతిలో గుర్తుంచు కునేలా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసిన మహనీయులు మహాత్మాగాంధీ అని చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ గాంధీ, ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వర య్య అని కొనియాడారు. అహింసా నాదాన్నే జాతి నినాదంగా మార్చి.. రక్తపు చుక్క నేలరాలకుండా ఇంతపెద్ద దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించి పెట్టిన మహోన్నత శిఖరం గాంధీజీ శాంతిమార్గంలో ఏదైనా సాధించవచ్చని నిరూపించారన్నారు. అలానే రహదారులు, ప్రాజెక్టులకు ఇంజినీర్‌గా సేవ చేసి దేశాభివృద్ధికి పాటుపడ్డారని, ఇంజినీరింగ్ విభాగానికి ఎంతో పేరు తెచ్చిన వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ప్రశంసించారు. చిలకలూరిపేట పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ, భారతరత్న, ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆవిష్కరించారు. లైసెన్డ్ ఇంజినీర్లు, సర్వేయర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగానే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విజయవాడ వరదల్లో బాధితులకు విశేష సేవలు అందించిన చిలకలూరిపేట మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సహాయక చర్యల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. సహాయక చర్యల్లో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం తరపున దుస్తులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు చెత్తసేకరణ వాహనాలు అందించారు. అనంతరం మాట్లాడిన ఆయన గాంధీజీ, మోక్షగుండం లాంటి మహానుభావుల విగ్రహాలను తను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసిన లైసెన్డ్ ఇంజినీర్లతో పాటు సర్వేయర్లను అభినందించారు.

## కోటప్పకొండ శాలివాహన సత్రానికి రూ. లక్ష అందజేత



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** కోటప్పకొండలో నిర్మితమౌతున్న కుమ్మరి శాలివాహన,ప్రజాపతి సత్రానికి ఓ అజ్ఞాతభక్తుడు రూ. లక్ష విరాళం అందజేశాడు. ఈ సందర్భంగా పట్టణంలోని సంఘ కార్యాలయంలో గురువారం చిలకలూరిపేట నియోజకవర్గ కుమ్మరి శాలివాహన,ప్రజాపతి సంఘ అధ్యక్షుడు నిడమానూరు హనుమంతరావు విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కోటప్పకొండలో సత్ర నిర్మాణం కొనసాగుతుందని, ఓ గది నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును అజ్ఞత భక్తుడు భరించటానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారని వెల్లడించారు. ఇందులో భాగంగానే ముందుగా రూ.లక్ష చెల్లించినట్లు చెప్పారు. ఈ నగదును సత్ర నిర్మాణ కమిటీ అధ్యక్షులు రంగయ్య, కోశాధికారి జి శివయ్యలకు సంఘ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సంఘ ప్రధాన కార్యదర్శి యంబూలూరి రామకృష్ణ, కోశాధికారి పత్తిపాటి నాగబాబు, ఉపాధ్యక్షుడు నాంపల్లి రమేష్‌బాబు, కె శివ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లైసెన్స్ మంజూరు : డాక్టర్ కె.జె మోహన్ రెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్కు డ్రగ్స్ అండ్ కాపీరైట్స్ డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ఇండియా నుండి లైసెన్స్ మంజూరు అయ్యిందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ను నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి సందర్శించారు. అనంతరం డాక్టర్ వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ను చాలా అధు నాతనమైనటువంటి పరికరాలతో, కాంపోనెంట్స్ తో బ్లడ్ సెంటర్ను మన నరసరావుపేటలో రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేశారన్నారు. అందుకు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డితో పాటు సభ్యులను అభినందిస్తున్నానని చెప్పారు. అదేవిధంగా బ్లడ్ సెంటర్కు లైసెన్స్ కూడా మంజూరు అయ్యిందన్నారు. త్వరలోనే ఈ బ్లడ్ సెంటర్ ను ప్రారంభించేందుకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ పి.వి. యం.శరత్ బాబు, కోశాధికారి గంద్రకోట మురళీకృష్ణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ . రెహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** ఏపీయూ డబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మాచర్ల ప్రెస్ క్లబ్ లో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సి విజన్ కంటి వైద్యశాలవారు జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గురువారం చెకప్ చేయించుకున్న జర్నలిస్టులకు రూ 500 ఖరీదు చేసే రెటీనా పరీక్షతోపాటు కళ్ళజోడు కూడా ఉచితంగా ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి సిబ్బందికి ఈ అవకాశం వినియోగించుకున్న జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు



**మాచవరం, మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాచవరం వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి అమ్మవారిని బాల త్రిపుర సుందరీ దేవిగా మరియు శివాలయంలోని భ్రమరాంబిక అమ్మ వారిని భ్రమరాంబికా దేవిగా ప్రత్యేక కాలం కలలో భక్తులకు దర్శనమిచ్చారు. చెన్నాయపాలెంలో బాల త్రిపులసుందరీ దేవిగా అమ్మవారు అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు రాత్రికి దేవస్థానంలో భజన కార్యక్రమం నిర్వహించి బతుకమ్మలకు కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. శివాలయం ధర్మకర్తలు వంకాయల కాశీ విశ్వనాథం, వంకాయల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈపూరు ఎక్సైజ్ సీఐగా డి.వెంకటేశ్వర్లు



**ఈపూరు మేజర్ న్యూస్ :** ఈపూరు సర్కిల్ ఎక్సైజ్ సిఐగా డి.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఆయన నెల్లూరు జిల్లా కందుకూరు నుండి ఈపూరుకు బదిలీపై వచ్చారు.అదేవిధంగా ఎస్ఐగా కే శ్రీనివాసరావు నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఆయన గుంటూరు జిల్లా పెదకూరపాడు నుండి ఈపూరుకు బదిలీపై వచ్చారు.ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న స్వర్ణ రేవతి బదిలీపై కందుకూరుకు వెళ్లారు.

## కలశ స్థాపనతో ప్రారంభమైన దసరా మహోత్సవాలు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 75 త్యాల్లూరులో శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో గురు వారం ఉదయం కలశ స్థాపనతో దసరా మహోత్స వాలు ప్రారంభమయ్యాయి. శ్రీ అన్నపూర్ణాదేవిని శ్రీ బాలాత్రిపురసుందరి దేవిగా అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రికి అమ్మవారికి శ్రీలలిత సహస్ర నామాలతో కుంకుమార్చన చేసి విచ్చేసిన భక్తులకు ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు అందిస్తారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.శ్రీ శివసాయి ట్రస్టు సభ్యులు పర్యవేక్షించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ఇనుమెళ్ళ గ్రామంలో బుధవారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నరసరావుపేట డిపోకు చెందిన బస్సు బొమ్మరాజు పల్లి వెళుతుండగా ఇనుమెళ్ళలో ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన గుంటుపల్లి పిచ్చయ్య(46)ని ఢీకొనగా తీవ్ర గాయాలు అయ్యాయి.చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పిచ్చయ్య మృతి చెందాడు.మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.పిచ్చయ్యది పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామం కాగా బ్రతుకుదెరువు కోసం ఇనుమెళ్ళ వచ్చి బ్రతుకు తున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు.

## నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన కూటమి నేతలు



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు ఉన్నగ్రామంలో జనసేన నాయకుడు పెద్దింటి వెంకట్రావ (కన్నెగండ్ల గ్రామం) కొత్తగా ప్రారంభించిన మోహన్ బియ్యం, కాఫీ,టీ పొడుల హోల్ సేల్ నూతన వ్యాపారాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాలరావు, గళ్ళ బాబు, మాజీ క్రోసూర్ మార్కెట్ యాడ్ డైరెక్టర్ ఏటుకూరి బ్రహ్మయ్య, శాలివాహన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగుల చంద్రం, పెదకూరపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, మండల తెలుగు యువత గళ్ళ శివ, సేవక్ కోటేశ్వరరావు లు నూతన వ్యాపారాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రమేష్ నూతన వ్యాపారాన్ని ప్రారంభించి ఉత్పత్తులను కొనుగోలు చేశారు.వ్యాపారం వృద్ధి చెందాలని దేవుడిని ప్రార్థించారు.

## రైతులకు న్యాయం చేసేలా పని చేయాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** రైతులకు న్యాయం చేసేలా వ్యవసాయ శాఖ సిబ్బంది పని చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. రైతుకు అన్యాయం జరిగేలా ఎవరూ వ్యవహరించవద్దని ఆయన సూచించారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బందితో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ అన్యాయం జరిగిందని రైతులెవరూ బాధపడకూడదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు అందించాలని సూచించారు. నిష్పక్షపాతంగా పని చేస్తూ రైతులకు సేవలు అందించాలని కోరారు. రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు పని చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఎరువులు, విత్తనాలను కొరత లేకుండా సమర్థవంతంగా రైతులకు అందించాలన్నారు. ఈ కెవైసి, మట్టినమూనాల సేకరణ, పంట సాగుదారుని హక్కు పత్రాల నమోదు ప్రక్రియలను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటిన్నరతో బీటీ రహదారి పనుల ప్రారంభం

- జలాల్ పురం నుండి కంభంపాడు వెళ్లే రహదారికి మహర్దశ..:
- రహదారి ప్రాధాన్యత గుర్తించి రూ. 1.5కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
- కూటమి నాయకులతో కలిసి గురువారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైకాపా పాలనలో మోకాలి లోతు గుంతల్లో కనీసం తట్ట మట్టి వేయలేదని గ్రామాలను, మండలా లను కలిపే రహదారులు నిర్లక్ష్యానికి గురయ్యాయని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ ధ్వజమెత్తారు.గురువారం కోటిన్నర నిధులతో మూడు కిలోమీటర్ల మేర జలాలుపురం నుండి కంభంపాడు బీటీ రహదారి నిర్మాణ పనులను గురువారం డిఈ వాణినాథ్, ఎంపీడీవో రామకృష్ణ ఏపీవో కోటేశ్వరరావు మాజీ ఎంపీపీ లు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, గళ్ల బాబురావు, క్రోసూర్ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఏటుకూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ ఎస్సీ నాయకులు పాటిబండ్ల బాలయ్య, తెలుగుదేశం పార్టీ నాయకుడు మద్దినేని సత్యం, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మక్కెన సాగర్, నేతలు అత్తిపట్ల లక్ష్మీనారాయణ, సరిపూడి గోపి, గర్నేని సాంబశివరావు, సరిపూడి రామారావు, అర్తిమల్ల కృష్ణ, మద్దినేని వెంకటరావు, నంబూరు నాగేశ్వరావు, ఏటుకూరి సురేష్, తెలుగు మహిళలు ముంతాజ్, పాటిబండ్ల శివమ్మ, కోంద్రు పద్మలత, రాయపాటి మహంకాళి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ అని రహదారి ఆవశ్యకతను గుర్తించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రహదారి నిర్మాణానికి కోటిన్నర నిధులు మంజూరు చేయించడం హర్షనీయమన్నారు. త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రయాణికుల రహదారి కష్టాలను తీరుస్తామన్నారు.

## కాశిపాడు, తమ్మవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని కాశిపాడు మరియు తమ్మవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది.మండల వ్యవసాయ అధికారిణి ఐ.శాంతి మాట్లాడుతు రైతుల భూసార పరీక్షలు ఆధారంగా వారి భూమిలో ఏ మోతాదులో సేంద్రియ కర్బనం, సూక్ష్మపోషకాలు మరియు ప్రధాన పోషకాలు ఉన్నాయో తెలుసుకొని రసాయనిక ఎరువులు వాడాలని తెలియజేశారు. ప్రత్తిలో గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. .డాక్టర్ బి. శ్రీదేవి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పశు సంవర్ధక శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల, పశు కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి తెలియజేశారు.యు.శ్రీ నిత్య, ఉద్యానాధికారి ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాలను మరియు ఉపాధి హామీ పథకంలో పండ్లతోటలు మరియు పూల తోటలు వేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయంతో పాటు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని రైతులు వినియోగించు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సాయి ప్రసన్న కుమార్, గ్రామ నాయకులు కేలం సుబ్బారావు,సిద్దంశెట్టి సాంబశివరావు, మల్లెల శివాజీ మరియు ఆయా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గ్రామ సభ : వ్యవసాయ అధికారి




**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని రేగులగడ్డ మరియు చెన్నాయపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి ఆర్ సి వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రత్తి పంటలో యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్యం గురించి గ్రామ రైతులకు గ్రామ సభ నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మండ్ల మంగమ్మ రామ్ కోటయ్య, మాజీ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య, వ్యవసాయ అధికారిని కె. రామమ్మ, వ్యవసాయ సహాయకులు వంశీ, గోపి గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పట్టణ వాసులపై నెలకు తొలగిన భారం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నగర, పట్టణాల్లో గత ప్రభుత్వం విధించిన 'చెత్త పన్ను'ను కూటమి ప్రభుత్వం రద్దు చేయటంతో ప్రజల్లో హర్షం వ్యక్తమౌతుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు.. చెత్తపన్నును రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో అన్ని నగర, పురపాలక సంస్థల్లో నెలకు కోట్ల మేర చెత్త పన్ను భారం ప్రజలపై తగ్గనుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చెత్త నిర్ణయాలతో ప్రజల్లో వ్యతిరేకత.. అనేక సంస్కరణల మాదిరి వైసీపీ ప్రభుత్వం చెత్తపన్ను తెరపైకి తెచ్చి ప్రజల నుంచి తీవ్ర వచ్చిందని, బహుటంగానే ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం 2021లో ప్రారంభించిన ఈ విధానంపై ప్రతిపక్షాలు, అన్ని వర్గాల ప్రజల వ్యతిరేకత వచ్చినా పట్టించుకోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ పతనానికి చెత్తపన్ను విధింపు ఒక కారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం చెత్త పన్నుతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయని పేర్కొన్నారు.

# కూటమి పార్టీలు స్పష్టమైన వైఖరి బహిర్గతం చేయాలి

- 3వ రోజు రీలే ధీక్షలలో రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు
- ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో అమరులకు నివాళి..



**నరసరావుపేట :మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రకటించాలని ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఏపూరి గోపాల రావు, ఉలవల రాములు డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్ లో చేపట్టిన రీలే దీక్షలు 3వ రోజైన గురువారం ఏపి రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు దీక్షలో పాల్గొనగా కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ముందుగా ఏపూరి గోపాలరావు, ఉలవల రాము విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. ప్రతిపక్ష ంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వమని కూటమిలో భాగస్వామ్యమైన టిడిపి, జనసేన ఇచ్చిన హామీ మేరకు విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వకుండా రాష్ట్రానికి చెందిన ఎంపీలు పార్లమెంటులో పోరాటం చేయాలని లేదా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమలాంటి ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకే బిజెపి వేగవంతం చేసిందన్నారు. ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం తగ్గించి మరింత నష్టాల్లోకి నెట్టివేస్తున్నా రన్నారని, కార్పోరేట్ కంపెనీలకు ఉక్కు పరిశ్రమను దారాదత్తం చేసి వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, నరసరావుపేట మండల కార్యదర్శి కోంద్రు ఆంజనేయులు,శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.రోశయ్య, కె.నాగేశ్వరరావు,సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత రెడ్డి, ఎఐటియుసి నాయకులు కాసా రాంబాబు, నాయకులు బి.నాగేశ్వరరావు, టి.బాబూరావు, సత్యనారాయణ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6న మెగా జాబ్ మేళా : ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత కోసం ఈనెల 6వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతా రామయ్య హై స్కూల్లో ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది ఈ జాబ్ మేళాలో సుమారు 30 కంపెనీలు రాబోతున్నాయి కాబట్టి నియోజక వర్గంలో ఉన్న నిరుద్యోగ యువత తమ పేర్లను ముందుగా ఒక క్యూ ఆర్ కోడ్ ద్వారా లేదా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయం (శ్రీనివాసరావుపేట మెయిన్ రోడ్డు) లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనబోయే వారు పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ నుండి పీజీ వరకు చదివినవారు అర్హులని, అద్భుతమైన అవకాశాన్ని నియోజ కవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసు కోవాలని, దీనికి ఎటువంటి ఎంట్రీ ఫీజు వసూలు చేయబడదని, ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.



## ఊరేళ్లుతుంటే పోలీసులకు తెలియజేయండి : జిల్లా ఎస్పీ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** దసరా పండుగ పురస్కరించుకొని ఏవరైనా ఇంటిని వదిలి ఊరేళు తుంటే అట్టి సమాచారాన్ని స్థానిక పోలీసుస్టేషన్లో తెలియజేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఇల్లు విడిచి ఊర్లకు వెళ్లేవారు అట్టి సమాచారన్ని స్థానిక పోలీసుస్టేషన్ కి సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా యల్ హెచ్ యమ్ ఎస్ పోలీస్ యాప్లోకి వెళ్లి మీ వివరాలు మరియు చిరునామాతోపాటు సెల్ నెంబర్ ఇచ్చి ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని చెప్పారు. ఆలా రిజిస్టర్ చేయించుకున్నవారి ఇల్లు సీసీ కెమెరా పర్యవేక్షణలో నిఘా ఉంటుందన్నారు. తాళం వేసి వున్నా మీ ఇంటి భద్రత కోసం పోలీస్ వారు అందిస్తున్న ఉచిత సేవలను పల్నాడు జిల్లా ప్రజలు ఉపయోగించు కోవాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు కోరారు.

## మండలంలో ఉపాధిహామీ గ్రామసభలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండ లంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలు నిర్వహించటం జరిగింది అని ఎం.పి.డి.ఓ పి.శ్రీనివాసరావు అన్నారు. పిల్లట్ల గ్రామ సచివాలయంలో సర్పంచి ఎల్.పార్వతి సాంబ శివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో 15 గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చేపట్టబోయే పనులు గురించి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. సభలలో ఏ. పి.ఓ వెంకటేశ్వర్లు, బడుగుల శ్రీను, ఆయా గ్రామాల సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో.హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన



**మాచర్ల, మేజర్ న్యూస్ :** రీడ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో రీడ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై ర్యాలీ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు,ఎలా వ్యాపిస్తుంది,ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ లక్షణాలు,అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజములో ఎలాగ కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జయమ్మ, ఆశా వర్కర్ ఎస్ బసిరిన్,రీడ్స్ స్టాఫ్ ఔట్ రీచ్ వర్కర్ మౌలాబీ పీర్ ఎడ్యుకేటర్ మస్తాబీ, వై ఆర్ జి (సీసీఎఫ్) కె.ధమయంతి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావాలి : అంబటి



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర్ లో శుక్రవారం జరగనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం తాడేపల్లి బైపాస్ రోడ్ లోని క్రోమాలో వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా అంబటి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం గుంటూరుని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిర్ లో జరిగే వైసీపీ జిల్లాస్థాయి సమావేశానికి మంగళగిరి నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య,పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రన్న పాలనలో చల్లగా ఉండాలి : ఎమ్మెల్యే అరవిందబాబు



**నరసరావుపేట :మేజర్ న్యూస్** దసర శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తొలిరోజైన గురువారం శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో కొలువై యున్న విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని నరసరావుపేట ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సతీమణి సుధా రాజేశ్వరి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనాంతరం వేద పండితులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు దంపతులకు ఆశీర్వచనాన్ని అందజేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు.

## శ్రీనివాసరెడ్డి పెద్దకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం రంగారెడ్డిపాలెంలో వైఎస్ఆర్సిపి నాయకులు వేరువ శ్రీనివాసరెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో గురువారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి చిత్ర పటానికి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వెంకటప్పరెడ్డి, కనక పుల్లారెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డి, వెన్నపూస నాగిరెడ్డి, భవనం నర్సిరెడ్డి, జాగర్లమూడి వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుమ్మరి యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా గురువారం రైల్వే స్టేషన్ సమీపంలోని నిరుపేదలకి దుప్పట్లు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా గోగులపాడు మాజీ సర్పంచ్ సిద్దెల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి సంపాదనలో కొంతవరకు ఖర్చు చేసి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు చింకా అంకమ్మరావు, పిక్కిలి శివ, వేణుబాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు తొలగించాలి : కరాలపాటి జానీ



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లను తొలగించాలని భారత్ కిసాన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాలపాటి జానీ డిమాండ్ చేశారు . పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి నగర పంచాయితీలో ని భారత్ కిసాన్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఆయన మాట్లాడుతూ, విద్యుత్, ఇంధన సర్దుబాటు చార్జీల పెంపు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపహరించుకోవాలని, వ్యవసాయ పంపుసెట్లులకు "స్మార్ట్ మీటర్లను తొలగించాలని "భారత్ కిసాన్ యూనియన్"రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాలపాటి జాని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్ల పరిపాలనలో , వివిధ రూపాలలో ప్రజలపై మోపిన విద్యుత్, ఇతర భారాలను, తగ్గిస్తామని, విద్యుత్ చార్జీలు పెంచబోమని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, ఆ హామీకి భిన్నంగా ఈరోజు చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ఇంధన సర్దుబాటు చార్జీల నెపంతో (ఎఫ్పిపిసిఎ) 20 22బి23 సంవత్సరానికి గాను సుమారు రూ8114 కోట్ల రూపాయల భారం వేస్తూ, మూడు విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలతో, విద్యుత్ నియంత్రణ మండలి ఈ ఆర్ సి ద్వారా నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. 20 23బి24 సంవత్సరానికి సంబంధించి మరో రూ 11 వేల కోట్ల రూపాయలకు పైగా సర్దుబాటు చార్జీల భారం ప్రజలపై మోపబో తున్నారని, దాదాపు 20 వేల కోట్ల రూపాయల భారం వినియోగదారులు, రాష్ట్ర ప్రజలపై భారం మోపబోతున్నారని వార్తలు వస్తుంద నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## పివి సురేష్ను సన్మానించిన ఎమ్మెల్యే జీవి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మానవ సేవ సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు, సమాజ సేవకుడు మున్సిపల్ కౌన్సిలర్ పివి సురేష్ బాబు వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ (డబ్ల్యూహెచ్ఆర్పిసి) వారిచే డాక్టరేట్ అందుకున్నందుకు శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించి అభినందించారు. శాసనసభ్యులు ఆంజనే యులు మాట్లాడుతూ వినుకొండ ను ఢిల్లీలో వినిపించి నందుకు హృదయపూర్వకంగా అభినందించి ఇంకెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సమాజ సేవలో ముందుకు వెళ్లాలని నా ప్రోత్సాహం నీకు ఎప్పుడూ ఉంటుందని అన్నారు అన్నారు మక్కెన మాట్లాడుతూ ఇంకా 15 సార్లు రక్తం ఇచ్చి వందసార్లు రికార్డ్ సాధించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బిజెపి నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంగలూరు, గుండేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అంగలూరు, గుండేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు గురువారం నిర్వహిం చారు. అందులో భాగంగా ఆయా గ్రామాలలోని పంట పొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేసి గ్రామసభలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన గ్రామ సభలలో మాట్లాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాన్ని సాధిం చేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందించడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో పంటలను పరిశీలించిన తర్వాత



రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ప్రస్తుతం పంట మీద ఆకు చుట్టువరుగు కనిపిస్తుందని దాని నివారణకు గాను వాడవలసిన మందులను రైతులకు తెలియజేశారు. రైతులు కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో వేసుకుంటూనే లాభసాటిగా ఉంటుందని, అలాగే పైపాటుగా కొంత ఎరువులు తగ్గించి వేసుకోవాలని, విపరీతంగా ఎరువులు వేసుకోకూడదని తెలియజేశారు. గ్రామ సభలలో ప్రతి గ్రామంలోనూ రైతులు తైవాన్ స్ప్రేయర్ లు, తార్పాలి పట్టలు అడగటం జరిగింది.దానికి ఏవో స్పందిస్తూ పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, గవర్నమెంట్ నుండి బడ్జెట్ రాగానే రిలీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశా రన్నారు. అవి రాగానే అందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అప్పారావు, వ్యవసాయ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



**తాడికొండ, మేజర్‌న్యూస్ :** ఇప్పటివరకు మండలంలో వివిధ గ్రామాలలో పనిచేసి బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శులకు స్థానిక మండల పరిషత్ కార్యాల యావరణలో గురువారం ఎంపీడీ వో సమతా వాణి సన్మానించారు. సాధారణ బదిలీ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళుతున్నారు. ఒకరికొకరు అలింగణం చేసుకోవటం కనిపించింది.

## కృత్రిమ శ్వాస యంత్రం అందించిన రోటరీ క్లబ్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి చొరవతో ఊపిరితి త్తుల వ్యాదితో యిబ్బంది పడుతున్న వెంకటేష్ కు రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్సి వారు సి – పాప్ కృత్రిమ శ్వాస యంత్రం అందజేశారు. స్థానిక గుంటూరు శ్రీనివాసతోటలో నివాసం ఉంటున్న యర్రబోతుల వెంకటేష్ కొన్ని సంవత్సరాలుగా ఊపిరితిత్తుల వ్యాదితో ఇబ్బంది పడుతున్నారని, వీరిని సామాజిక సేవా దృక్పథంతో ఆదుకోవాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ వారిని కోరగా, క్లబ్ బృందం రూ. 55,000/- విలువ గల సి-పాప్ కృత్రిమ శ్వాస యంత్రం అయిన వైద్య పరికరాన్ని గురువారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి గారి చేతుల మీదగా సంస్థ ప్రెసిడెంట్ పొనకాల బాల సుబ్రమణ్యం, సెక్రటరీ తోట్టెంపూడి నవీన్ చక్రవర్తి మరియు క్లబ్ సభ్యుల తరపున అందచేసారు. ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ... రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్ వివిధ కమ్యూనిటీ సేవా ప్రాజెక్టలలో చురుకుగా పాల్గొంటోంది, భవిష్యత్ లో కూడా ఇలానే చాలా మంచి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో కోరిన వెంటనే ఆదుకోవటానికి ముందుకు వచ్చిన రోటరీ క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి ధన్యవాదాలు తెలిపారు. డా. ప్రత్యూష్, డా. శిల్ప, మాజీ అధ్యక్షురాలు కందిమల్ల స్వప్న, పెరవలి కీర్తి, మన్నవ రాజగోపాల్, శరత్ బాబు, ఏడుకొండలు, ఎం. వీరయ్య, మరియు ఇతర సభ్యులు పాల్గున్నారు.

## ఆదర్శనీయం మహాత్ముడి జీవితం

### డాక్టర్ మహమ్మద్ మున్ను వెల్లడి



**గుంటూరు,మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు స్థానిక జైన్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను ప్రిన్సిపల్ కనకదుర్గ మరియు ఉపాధ్యాయ సిబ్బంది దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహా వ్యక్తి మహాత్మా గాంధీ అని మహమ్మద్ మున్ను పేర్కొన్నారు మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని, భారతదేశాన్ని బానిస సంకెళ్ల నుంచి స్వతంత్రం దేశంగా మలచటంలో అహర్నిశలు కృషి చేశారని అన్నారు. మహాత్మా గాంధీ సత్యము, అహింస లను ఆయుధాలుగా మార్చి స్వాతంత్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు సంస్కరణలు మనందరికీ ఆదర్శనీయమని డాక్టర్ మున్ను పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది అనూష, శ్రీదేవి, అఖిల, గాయత్రి ,షబీనా, ఇంకా విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బాలా త్రిపురసుందరి దేవిగా శ్రీ భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్:** శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల మొదటి రోజు బాలా త్రిపురసుందరి దేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. నవరాత్రులు పర్వదినములలో వివిధ ప్రత్యేక రూపములలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శినమిస్తారని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. నవరాత్రి ఉత్సవములు మొదటి రోజు ఉదయం గం. 5.00 సుప్రభాతసేవ, హారతులు, గం. 10.00లకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు జరిగాయి. సాయంత్రం గం.5.00లకు శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చ నలు, గం. 6.00లకు హారతులు, ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము జరిగినవి. ఆలయ యాగశాల నందు చండీ, రుద్ర హొమములు భక్తులు జరిపించుకున్నారు. నిత్య అన్నదాన భవనము నందు భక్తులు శ్రీ స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించినారు. గురువారము సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా సాయంత్రం గం.5.30లకు డి. వెంకటేశ్వర్లు, వెనిగండ్ల వారిచే భజన, గం.6.30 నుండి పి. ఆమని నాగప్రియ, కొల్లూరు వారిచే కూచిపూడి నృత్యం, గం.8.30 నుండి కె.వెంకటేశ్వరరావు, పెదకాకాని వారిచే గణపతి మహాత్యం నాటకం నుండి పూజ ప్రదర్శన, గం. 9.30 నుండి నల్లక శ్రీనివాసరావు, గుంటూరు గయోపాఖ్యానము నుండి యుద్ధం సీను మొదల్కెన కార్యక్రమములు భక్తులను కనువిందు చేసినాయి. శుక్రవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ గాయత్రీదేవిగా, భక్తులను అనుగ్రహిస్తారని ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

## అందరిపై అమ్మ ఆశీస్సులు: ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** భక్తుల పాలిట కల్పతరువై... మనసారా వేడిన మహిళల కొంగు బంగారమై... వారి కష్టాలను కడతేర్చి, అష్టైశ్వర్యాలను ప్రసాదించే జగన్మాతగా చుట్టుగుంట పోలేరమ్మ తల్లి పూజలందుకుంటున్నట్లు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ఎంతో ప్రాశస్త్యం గల పోలేరమ్మ తల్లి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం ఆనవాయితీగా ఆయన వ్యాఖ్యానించారు. ఆ అమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. 21 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా చుట్టుగుంటలోని పోలేరమ్మ తల్లి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ప్రారంభ రోజైన గురువారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, చుట్టుగుంటలో కొలువైన పోలేరమ్మ తల్లి అత్యంత మహిమాన్వితురాలని తెలిపారు. ఆమెకు ఉత్సవాలు జరపడం మొదలు పెట్టిన నాటి నుంచే ఈ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందడం మొదలైనట్లు చెప్పారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి పోలేరమ్మ అని తెలిపారు. శక్తి ప్రదాయని అయిన చుట్టుగుంట పోలేరమ్మ తల్లిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించి, అర్చించి, తరించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుగుంట పోలేరమ్మ దేవస్థానం ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పలువురు కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వీవర్ శాలను సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు



**మంగళగిరి మేజర్ న్యూస్:** ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాలను గురువారం మధ్యాహ్నం సందర్శించారు. వీవర్స్ శాలలో చేనేత కార్మికులు తయారు చేస్తున్న వివిధ రకాల చీరలను, అత్యాధునిక మగ్గాల ఏర్పాటు, క్వాలిటీ కంట్రోల్ రూమ్, సేల్స్ కౌంటర్లను పరిశీలించారు. చేనేత కార్మికులతో చర్చించి చీరలు తయారు చేయడానికి ఎన్ని రోజులు పడుతుందని వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యంత ఆధునిక సదుపాయాలతో వీవర్ శాలను ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేష్‌ను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఈ ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందంలో జయశర్మ, కేటీ, తదితర సభ్యుల కు వీవర్స్ శాల కమిటీ సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, కారంపూడి అంకమ్మరావులు వీవర్ శాల సంబంధించిన అనేక విషయాలు వారికి తెలియజేశారు. నారా లోకేష్ చేనేత కార్మికుల చేయూతనందించేందుకు వారికి ఆధునాతన డిజైన్లు నేర్పించడంతోపాటు ఆదాయం పెరిగే మార్గాలను ఈ వీవర్స్ శాల ద్వారా చేనేతకు కొత్త రూపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.

## ఛలో విజయవాడ:కౌలు రైతు సంఘం పిలుపు



**తెనాలి మేజర్ న్యూస్ :** కౌలు రైతుల సమస్యల పరిష్కారానికై అక్టోబర్ 8న నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు అన్నారు. గురువారం తెనాలి గోలిడొంక పొలాల వద్ద రైతులతో కలసి చలో విజయవాడ కరపత్రాన్ని విడుదల చేశారు.ఇటీవల వచ్చిన కృష్ణానది బుడమేరు వరదలు, అధిక వర్షాలు కారణంగా కృష్ణ పరివాహక ప్రాంతాల్లో పంటలన్నీ జలమయ్యాయని, వాటితో పాటు కంద, పసుపు, నిమ్మ, అరటి లాంటి వాణిజ్య పంటలకు రైతులు లక్షల్లో పెట్టుబడి పెట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి, రైతులు పొట్లూరి రామయ్య తులిమిల్లి నాగేశ్వరరావు, జెట్టి శ్రీను, కల్లూరి శ్రీను, మేకల చిట్టిబాబు పాల్గున్నారు.

## ఇప్పటం గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ప్రారంభం



**తాడేపల్లి, మేజర్ న్యూస్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు దివీస్ ల్యాబరేటరీస్ సహకారంతో ఇప్పటం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకంను పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య గురువారం ప్రారంభించారు. రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేసిన దివీస్ ల్యాబరేటరీస్ వారిని, అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శంకరశెట్టి పిచ్చియ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి నందం అబద్దయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు పలు చోట్ల సొంత నిధులతో రక్షిత మంచి నీటి పథకాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామ స్వరాజ్యం అంటే ఎలా ఉంటుందో ఇప్పటం గ్రామాన్ని చూస్తే అందరికి అర్థమవుతుంద న్నారు. ఇప్పటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోడ్ల వెడల్పు పేరుతో కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడినట్లు తెలిపారు.

## ఆర్ ఆర్ మూర్తి వృద్ధుల సేవ అందరికీ స్ఫూర్తి కావాలి..



**గుంటూరు (కార్పొరేషన్):** వృద్ధులను అక్కున చేర్చుకుంటున్న వృద్ధుల సేవా సంస్థ నిర్వాహకులు ఆర్ ఆర్ మూర్తి అభినందనీయులని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు .. పాత గుంటూరు యాదవుల బజార్ లోని వృద్ధాశ్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించి, వృద్ధులకు ఆహారాన్ని అందించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో వివిధ కారణాలతో ఒం టరి పాలైన వృద్ధులను ఆదరించి ఆశ్రయం కల్పించిన మూర్తిని అభినందించారు.

**వయో వృద్ధులకు తోడు - అసహాయులకు నీడ.. ఎందరికో స్ఫూర్తి - ఆర్ఆర్ మూర్తి వృద్ధుల సేవా సమితి**

మారుతున్న కాలంతో పటు కుటుంబ జీవనం లోను అనేక మార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. వెనుకటి ఉమ్మడి కుటుంబాలు కొనసాగలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఏ ఒక్కరికి ఆపద వచ్చినా ఇంట్లో ఉన్న మిగిలిన వాళు ళ్ళ వారికి సేవలు అందించడమో, లేదంటే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్చడమో చేసే వారు. ముఖ్యంగా ఇంట్లో వయో వృద్దులు ఉంటె బయటకు వెళ్లిన వాళ్ళు పెద్దగా చింతించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ప్రస్తుతం ఇంట్లో భార్య, భర్త ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటేనే కానీ కుటుంబాలు జరగని పరిస్థితి ఉంది. ఇలాంటి కుటుంబాల్లో వారి పెద్దలను కనిపెట్టుకుని ఉండడం సాధ్యం కావడం లేదు. కన్న మమకారం తల్లి దండ్రులను వదలి ఉండలేక, వారికీ పూర్తిగా సేవలు అందించలేక సతమతమవుతున్న వాళ్ళు ఎంతో మంది ఉన్నారు. ఇటువంటి వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతొంది. అలంటి వారిని అక్కున చేర్చు కుని పెద్ద ఆసరాగా నిలుస్తోంది పాత గుంటూరు యాదవుల బజార్ లో ఉన్న శ్రీ ఆర్ ఆర్ మూర్తి వృద్ధుల సేవ సంస్థ. మూడు తరాలుగా తమ కుటుంబం వైద్య రంగంలో కొనసాగుతోందని స రాయవరపు ప్రసూనాదేవి తెలిపారు. తమ తల్లి దండ్రుల వృద్ధాప్యంలో అందించిన సేవలు తమను ఆలోచింప చేశాయని వెల్లడించారు. తమకు చదువు చెప్పిన గురువు వృధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆయనను తమ ఇంట్లోనే ఉంచుకుని సేవలు అందించినట్లు చెప్పారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని వృద్ధాప్యంలో ఉన్న అమ్మా, నాన్నలకు ఒక ప్రేమాలయం ఏర్పాటు చేయాలని సంకల్పించుకుని 2006 లో శ్రీ ఆర్ ఆర్ మూర్తి వృద్ధుల సేవ సంస్థను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అప్పటి నుండి సుమారు వెయ్యి మందికి పైగా వృద్దులకు సేవలు అందించినట్లు వెల్లడించారు.

**తమ సేవ సంస్థలో వృద్దులకు అందిస్తున్న విశిష్ట సేవలు**

60 ఏళ్ళు దాటిన వృద్దులకు ప్రతినెలా ఉచితంగా వైద్య సేవలు నిర్వహించి బీపీ, షుగర్ మందులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఎవరికైనా అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సి వస్తే పది కిలోమీటర్ల లోపు అంబులెన్సు సేవలు ఉచితమని,ఆమె తెలిపారు.